
# అక్క దృష్టిలో...

★



* రచన : శ్రీ గోకుల జగన్నాథ్ *

అలవాటు ప్రకారం ఆరోజు శేషు గడ్డయిసుకలో కూర్చుని, లోకాభిరామాయణం చెప్పుకోసాగాం సుందరం నేనూ. మాకు కాళీవున్న టైములో వాడూ నేనూ కలసి అలా ఆగడ్డలో కూర్చుని, గంటల తరబడి ఏదో ఒకాటి మాట్లాడుకోవటం అలవాటయిపోయింది.

సుందరం నేనూ ఇంటర్ వరకూ కలసి చదువుకున్నాం. ఆ తరువాత నేను బి.ఏ. చదివి పాసయి కాళీగా వున్నాను. వాడు ఇంటర్‌తోనే ఆపి కాళీగావున్నాడు. అందుక్కారణం ఆక్షిపాస్తులే. ఆ రోజు టాఫిక్ అనుకోకుండా ఆడవాళ్ళ మీద. కొందరి ఆడవాళ్ళతో మాకున్న అనుభవం మీద మళ్ళింది. అయితే వాడు స్వేచ్ఛాజీవి.

"రచయితన్నవాడు తప్పును చెప్పి ఆ తప్పును సరిదిద్దే వరకే భాద్యుడు, కాని తనే చేయాలని మాత్రం లేదు..." అంటాడు వాడు.

"అయితే మనం చెప్పేవి శ్రీరంగనీతులూ దూరేవి దొమ్మరిగుడిసెలూనా?" అన్నాను.

"దూరవచ్చు! రచయితగా. అయినా ఎవరిష్టం వారిది..."

"ఓవర్ధమాన రచయితగా అయినా నువ్విట్లా మోహానికి మసిపూసుకోవటం సమంజసం కాదంటాను..."

"చూడరా! నువ్వూ ఓరచయితవే. తప్పులు చేయని రచయిత అంటూ ఎవడూ లేడు. అనుభవం రావాలంటే తప్పులు చేయాలి. అదే కథగా చెప్పాలి. దాన్ని నూటికి డెబ్భైమంది ఆమోదిస్తే కనీసం యాభైమందన్నా అమలు పరుస్తారు. ఆ తృప్తిచాలు రచయితకు. ఇలాంటివన్నీ పట్టించుకుంటే రచయితగా నువ్వెదగలేవు..."

"అయితే రచయితన్నవాడు స్వేచ్ఛగా విహంలా వినీలాకాశంలో ఎగరొచ్చంటావ్?"

"నిర్భయంగా! అప్పుడే రచయిత తాలూకా భావ పరంపరకు అనుభవాలు తోడవుతాయి. అప్పుడే చిరకాల రచయితగా మనగలుగుతాడు..." నాకు తెలుసు వాడి భావాలు. అందుకే గుర్తింపుకోస్తున్నాడు.

♦ ♦ ♦

సూట్‌కేసు, బెడ్డింగ్ బెర్తుమీద సర్ది వచ్చి డోర్ దగ్గరనిలబడ్డాను.

"సరిగ్గా యీరోజే బావ వూళ్ళో లేకుండా పోయాడు..." అంది అక్క కాస్త నొచ్చుకున్నట్లుగా.

"వ్యాపారం తప్పదుకదా! అయినా బావ మాత్రం వుండి ఏంచేస్తాడు కనక..." అంటూ విషయాన్ని తేలిగ్గా తీసుకోవటంతో అక్క నిట్టూర్చింది. అమ్మా నాన్న చిన్నతనంలోనే పోగా నన్ను పెంచి ప్రయోజకుణ్ణి చేసింది అక్క.

నామీద ప్రేమాభిమానాలు పుష్కలంగా వున్న ఆ యింట్లో పెరిగి బి.ఏ. డిగ్రీ పుచ్చుకొని రెండేళ్ళు కాళీగా యింట్లో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవటం యిష్టంలేక అవీయివీరాసి మినీ రచయిత ననిపించుకున్నాను. కష్టపడిచదివింది వుద్యోగం వెలగబెట్టడానికే గనక అతికష్టం మీద వుద్యోగం దొరికింది విశాఖలో.

"ఒరే ప్రభూ! జాగ్రత్తగా మసలుకుంటూ సక్రమంగా డ్యూటీ చేసుకుని, బుద్ధిగారూమ్‌లో పడివుండు. నీకేమయినా అయితే నేనుభరించలేను. ఆరోగ్యం జాగ్రత్త...ఆఁ!"

"అలాగే అక్కా! వెళ్ళొస్తా..." అన్నాను.

"మామయ్యా! టాటా" అన్నారు పిల్లలదంరూ. ఫలితంగా చేయి వూపి వూరుకున్నాను. మాతోపాటు బెడ్డింగ్ పట్టుకుని స్టేషన్‌కి వచ్చిన పనిమనిషి లక్ష్మి వేపు చూసి 'వెళ్ళొస్తాను' అన్నట్లు కళ్ళతోనే సౌజ్ఞ చేశాను. ఆమె కనుకొలుకుల్లో ఎక్కడో చిన్నకన్నీటి బిందువు మెరిసిందాక్షణం. ఆశ్చర్యంపోయాను! చలించిపోయాను! బండి కదిలింది, బెర్తు మీద కూర్చుని అలా కళ్ళు మూసుకున్నాను.

అప్పటివరకూ నిశ్చలంగా వున్న నా మనసు కలుషితం అయిందెందుకో. లక్ష్మి రూపు కళ్ళ ముందు మెదులుతోంది.


లక్ష్మికి తల్లీతండ్రే లేరు. వున్నదల్లా వృద్ధాప్యంలో వున్న ఆమె పెద్దమ్మ. లక్ష్మి మాయింట్లో పనికి చేరేటప్పటికి ఆమెకు పన్నెండేళ్ళుంటాయ్. అప్పటికి యింటర్ సెకండియర్ చదువుతున్నానేను. లక్ష్మి పనిపిల్లేఅయినా మా యింట్లో మనిషిగా చలాకీగా తిరిగేది. అయితే అప్పటికి ఆమెను ఓ పనిపిల్లగానే చూశాను. అక్కయిచ్చిన చనువువలనో మరెందువలనో నా మీద అప్పుడప్పుడూ పెత్తనం చెలాయించటానికి ప్రయత్నించేది.

ఇంటర్ పూర్తిచేసి అనకాపల్లి కాలేజిలో బి. ఏ. మొదటి సంత్సరం చదువుతుండగా మొగ్గగా వున్న లక్ష్మి రేకలు విప్పుకు విరిసింది. ఆ విషయం నేనేం అంతగా పట్టించుకోలేదు.

మా హృదయ పూర్వకమైన దీపావళి అభినందనలు!!

పిండి రుబ్బే మెషిన్!!

SVE



మినిషెఫ్ గ్రైండర్

* విద్యుత్ శక్తితో పరిగెత్తె క్రొత్త నమూనా పిండి రుబ్బే మెషిన్.

* ఇంటి పనికీ, హోటల్సుకూ, కేంటిన్‌లకు చాలా వుపయోగమైనది.

Silent Running, Long Life.
Mini Wet Grinder For House Use.

ఇంటి పనులకుగాను "మినిషెఫ్" పిండి రుబ్బే మెషిన్ రెడీగా వున్నది.

విశేషాంశములు :—చూచుటకు అందముగా వుండును. చిరకాల మన్నిక, నిశ్శబ్దమైన పరుగు, ఖర్చులో తక్కువ.

ఆంధ్రప్రదేశానికి సోల్ సెల్లింగ్ ఏజెంట్లు.

శ్రీ బాలాజీ మిల్ స్టోర్సు, 145-ఎ, రాష్ట్రపతి రోడు, సికిందరాబాదు-3 (ఎ. పి.)

: తయారించువారు :

Phones : 32023 & 31577

**Sri Venkateswara Engineering Works,**

54, Mettupalayam Road : : COIMBATORE-641011

అయితే బి.ఏ. పూర్తిచేసి యింటికి వచ్చాను ఆమెలో చాలా మార్పు గమనించాను. ఆడవాళ్ళకది సహజమేమో. లక్ష్మి కడిగిన ఆణిముత్యంలా వుండదు, మేను అపరంజి కాదు, అట్లాని కారు నలుపూ కాదు. ఆమె నడక రాయంచలా వుండదు. అయినా ఏదో ఆకర్షణ. అదే అయింది నాలోని సంఘర్షణ. ఎవరికైనా తమ దృష్టి ఒకదాని మీదే కేంద్రీకృత అయినప్పుడు అది వాళ్ళ కళ్ళకు అందంగానే కనపడుతుంది. అట్లాగే నేనుకూడా ఫీలవుతున్నాను. అయితే అట్లా ఆలోచిస్తున్నందుకు నన్ను నేనే తిట్టుకున్నాను. కారణం నేను రచయితను కనుక.

ఉదయమే బావి దగ్గర ముఖప్రక్షాళనం చేసుకునేప్పుడు సబ్బూ టవలూ తెచ్చిపెట్టి, నీళ్ళు తోడి పెడుతుంది. ఆమె వంగి నీళ్ళు తోడుతుంటే, కాస్త లూజుగా వున్న జాకెట్‌లో నుంచి వక్షస్థలం క్లియర్‌గా కనపడుతుంటే చాలా యిదిగా ఫీలయ్యేవాణ్ణి.

ఓరోజు...ఆరోజు బావ వూళ్ళో లేడు. వెంకటరమణాలోకి ఏదో పాత పురాణం సినీమా వస్తే ఫస్టుషోకి బయలుదేరింది అక్క పిల్లలతో. అయితే గదిలో ఏదో మాగజైన్ చదువుకుంటున్న నాతో చెప్పిందా విషయం నన్నూ రమ్మంది.

"మీరు వెళ్ళండక్కా! నేను చూశాను...కాకపోతే సినీమా విడిచి పెట్టే టైంకి వస్తాన్లే..." అనేశాను.

"అవసరం లేదులే! పక్కింటి కామాక్షమ్మ పిన్నిగారు కూడా వస్తున్నారు..." అనేసి వెళ్ళిపోయింది. మళ్ళీ మాగజైన్ చదవటంలోని మగ్నమయిపోయిన నేను లక్ష్మి కాఫీకప్పుతో రావటంతో వాస్తవానికొచ్చాను.

"థేంక్యూ!" అన్నాను కప్పందుకుంటూ. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో కాఫీ త్రాగటం నా కలవాటు. కాఫీ త్రాగ్గానే ఖాళీ కప్పు తీసుకెళ్ళిపోయింది లక్ష్మి. మళ్ళీ పుస్తకంలోకి తలదూర్చటానికి మనస్కరించలేదు. గదిలో రెండు మూడుసార్లు పచార్లు చేశాను.

నాలో ఏదో తృష్ణ...కానికాని నేను రచయితను. మరీ అంత బలహీనమయిపోయిందేం నా మైండు. నా రచన ద్వారా ఒకరి బ్రతుకు బాగుచేయాలి కాని, నా చేతులతో నేనే ఒకరి బ్రతుకు నాశనం చేయకూడదు. నా ప్రిన్సిపల్స్‌కి వ్యతిరేకమయినదీ ఆలోచన.

అయితే వెంటనే సుందరంగాడి మాటలు స్ఫురణకు వచ్చాయ్. కవి నిరంకుశుడు! నిరంకుశుడు. ఏమయినా చెయ్యొచ్చు! చెయ్యొచ్చు. ఇలాంటి ఈ వాతావరణాన్ని మర్చిపోయి అక్క ఎందుకు యీ అవకాశాన్ని కల్పించింది? అక్క దృష్టిలో లక్ష్మి కేవలం ఒక పనిపిల్ల? అంతే.

భోజనం ముగించి, హాల్లో మడత కుర్చీలో వాలాను తల క్రింద రెండు చేతులూ పెట్టుకుని. ఆలోచించి ఆలోచించి మైండు మొద్దుబారాక గదిలోకి వెళ్ళాను. చాలాసేపు అవీయివీ తిరగవేశాను.

లక్ష్మి వీధి తలుపు వేసి, హాల్లో లైటార్పి చాపేసుకుని పడుకుంది.

నా గదిలో లైటార్పి జీరో వాట్స్ బలుపుంచాను. మంచం మీద వెల్లకిలా పడుకున్నాను. గుండె శరవేగంగా కొట్టుకుంటోంది.

"లక్ష్మి!" నెమ్మదిగా పిలవాలనుకుంటూ బిగ్గరగానే పిలచేశాను. లక్ష్మి మాట్లాడలేదు నేను లేచి చూడలేదు. రాదేమో నిద్రపోయిందేమో...గాజుల చప్పుడు వినిపించింది. ఆ తరువాత లక్ష్మి ఆకారం లైటు కాంతిలో కనిపించింది.

మంచం దగ్గరగా వచ్చి నిలబడింది. నెమ్మదిగా చెయ్యి పట్టుకున్నాను. లాక్కోటానికి ప్రయత్నించలేదు. రెండో చేయి పుచ్చుకున్నాను. ఆమె గింజుకోలేదు. రెండడుగులు వెనక్కి వేసింది. అట్లాకాసేపు... నాలోని బలహీన బీజం మొలకెత్తి శాఖోపశాఖలై విస్తరించింది. ఆమె దాన్ని నరకటానికి యత్నించలేదు. అంతే కాలం స్తంభించిపోయింది.

అలాంటి అనుభవాలు మూడు.

బండి ఓ జర్కింగ్ యిచ్చి ఆగటంతో, వాస్తవానికొచ్చి బయటకు చూశాను, అనకాపల్లి స్టేషనది. నిట్టూర్చాను.

◆ ◆ ◆

ట్రైనింగ్ సంవత్సరం పూర్తిచేసి రాగానే కంపెనీ ప్రమోషన్ ఆర్డరు చేతిలో పెట్టింది. ఆ విషయం అక్కా బావలతో చెప్పటానికని ఆనందంగా బయలుదేరాను.

ఇల్లు విడిచిపెట్టి సంవత్సరం పై చిలుకవుతుందేమో అక్క నన్ను చూడగానే కౌగలించేసుకుంది.

"ఏమిట్రా యిట్లా అయిపోయావు ప్రభూ!" అంది.

"నాకేంగాని అక్కా! నీకో గుడ్ న్యూస్" అన్నాను నవ్వుతూ.

"ఏమిటిది?"

"నాకు ప్రమోషన్..."


"కంగ్రాజ్యులేషన్స్" అభినందన తెలిపాడు బావ.

అక్క అనవసరంగా ఆర్భాటం పెంచుకుని అవనీ యివనీ చేసి పెడుతూనే వుంది.

పనిమనిషి యింకో ఆవిడ వుండటం గమనించాను.

లక్ష్మి ఏది? పెళ్ళయిపోయిందా? కాపురం చేసుకుంటోందా? ఆ విషయం అక్కెందుకు రాయలేదు నాకు?

చక్కని అల్లిక - చిరకాల మన్నిక




వీనస్ నిట్టింగ్ కంపెని

తిరుపూరు — 638 604.

అయినా అది ఓ పెద్దవిషయంగా తోచలేదు అక్కకి. ఆతురత వుండబట్టక అడిగాను అక్కను.

"అలాంటి దరిద్రపుగొట్టు మొహానికి పెళ్ళి ఒకటే..." అంది.

ఆశ్చర్యపోయాను. ఆమాట ఎందుకో పిడుగుపాటులా అనిపించింది.

"అది చెడిపోయిందిరా! అడ్డమయిన తిరుగుళ్ళూ తిరిగి మనకు చెడ్డపేరు తెచ్చింది. అదృష్టవశాత్తూ నువ్విక్కడ లేవు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఆ అభాండం మనమీదే రుద్ది వుండేది మాయదారి లోకం..." గుండె ఓసారి పిడికిట పట్టి వదిలినట్లనిపించింది ఆ మాట వినగానే.

లక్ష్మి చెడిపోయిందా? అందుక్కారణం నేనేనా? నేనే...కాదు...అసంభవం...అవును...కాదు...నేనే నా మదిలో ప్రేరేపణ మొదలయింది.

అవును మగువ మీద మగవాడి కెంత మోజు వుంటుందో, మగువకూ అంతే వుండొచ్చు. ఆడదాని కోర్కెలు విరిసీ విరియని వయసులోనే. ఆ వయసుకు తగ్గ ముచ్చట జరగాలి. కాని అట్లా జరక్కుండానే ఆమెలో సెక్సు బీజం నాటితే అది చిలువలు పలువలుగా విస్తరించితే ఏమౌతుంది? ఆమె బ్రతుకు పతనం...ఆమె ఒకసారి రుచి చూసిన కోర్కెలను చంపుకోగలదా? అట్లాంటి నిగ్రహ శక్తి ఎందరికుంటుంది? లక్ష్మిలో వుండివుండదు. ఆ యవ్వనపు కోర్కెలు తీర్చుకోవటానికి అలవాటు పడిపోయి చెడిపోయింది. ఈ సమస్య యిట్లా దారి తీయటానికి ఎవరు బాధ్యులు. నేనా? లక్ష్మియా? అక్కదృష్టిలో నేను పవిత్రుణ్ణి. కాని లక్ష్మి దృష్టిలో?...

కథ ఫేర్ చేసి, కవరుమీద "కథాంజలి" అడ్రసు వ్రాసి పోస్టుచేశాను.

ఇంటికిరాగానే "బాబు కాఫీ!" అంటూ లక్ష్మి కాఫీ కప్పందించింది. నా కథలో లక్ష్మి ముఖ్యపాత్ర వహించటం వలన నవ్వుతూ చూశాను. ఆ చూపులో ఏ భావమూ లేదు. లక్ష్మి చాలా సిగ్గుపడిపోయింది. అయితే సుందరగాడు అనుభవపూర్వకంగా యిట్లాంటి కథలు రాసినా, నేనుమాత్రం అవకాశాలున్నా అనుభవాలకోసం అర్రులు చాచలేదు. అలా కథరాసి తృప్తి పడ్డాను, ఆ తృప్తి నాకు చాలు.